# భారతదేశ చరిత్ర

## ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ

భారతదేశంపై బ్రిటిషర్లు దశలవారీగా ఆధిపత్యాన్ని సాధించారు. అందుకోసం ఎన్నో యుద్ధాలు చేశారు. రాజ్యతంత్రాలు ప్రయోగించారు. వాటిలో ముఖ్యమైనవి మరాఠా, మైసూర్, సిక్కు యుద్ధాలు. వీటిపై అభ్యర్థులు తగిన అవగాహన ఏర్పరచుకోవాలి.

✪ సుగంధ ద్రవ్యాలు, వస్త్ర వ్యాపారం కోసం వచ్చిన ఐరోపా దేశాలు క్రమంగా వలస, వాణిజ్య, సామ్రాజ్యవాదాలను పెంపొందించుకుని పరస్పరం కలహించుకున్నాయి. ఆంగ్లేయులు మిగిలిన ఐరోపా దేశాలను ఓడించి భారతదేశంపై ఆధిపత్యాన్ని పొందారు.

✪ పోర్చుగీసు, డచ్, డెన్మార్కులు ఓడిపోయిన తర్వాత వారి వర్తక స్థావరాలను ఆంగ్లేయులు స్వాధీనం చేసుకున్నారు.

✪ ఫ్రెంచివారు ఆంగ్లేయులతో సుదీర్ఘ పోరాటం చేశారు.

✪ భారత భూభాగంలో ఆంగ్లేయులకు, ఫ్రెంచివారికి మధ్య జరిగిన సంఘర్షణలను కర్ణాటక యుద్ధాలు అంటారు.

✪ ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించడానికి యుద్ధాలు, సైన్య సహకార పద్ధతి, రాజ్య సంక్రమణ సిద్ధాంతం లాంటివి ఆచరించడం, బిరుదులు, భరణాలు రద్దు చేయడం, దుష్పరిపాలన నెపంతో రాజ్యాలు ఆక్రమించడం లాంటి సామ్రాజ్యవాద విధానాలు అవలంబించారు.

✪ ఆంగ్లేయులకు ఫ్రెంచివారికి మధ్య భారతదేశంలో మూడు కర్ణాటక యుద్ధాలు జరిగాయి. ఆర్కాటు పట్టణం రెండు కంపెనీల మధ్య యుద్ధాలకు కారణమైంది.

✪ మొదటి కర్ణాటక యుద్ధం 1740 – 48 మధ్య జరిగింది. ఆస్ట్రియా వారసత్వ యుద్ధం కారణంగా 1740లో ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌ల మధ్య ప్రారంభమైన ఈ యుద్ధం 1748లో ఎక్స్–లా–ఛాపెల్ సంధి ద్వారా ముగిసింది.

✪ మొదటి కర్ణాటక యుద్ధం నాటికి కర్ణాటక నవాబు అన్వరుద్దీన్, ఫ్రెంచి గవర్నర్ డూప్లే, అప్పటి మద్రాస్ ఆంగ్ల గవర్నర్ నికోలస్ మోర్స్.

✪ మొదటి కర్ణాటక యుద్ధంలో భాగంగా 1746లో డూప్లే–అన్వరుద్దీన్ సైన్యాల మధ్య శాంథోమ్ యుద్ధం జరిగింది.

✪ 1749 – 52 మధ్య రెండో కర్ణాటక యుద్ధం జరిగింది. ఈ యుద్ధానికి కారణం హైదరబాద్ కర్ణాటక రాజకీయాల్లో ఆంగ్ల, ఫ్రెంచి కంపెనీల జోక్యమే.

✪ హైదరాబాద్‌లో నాజర్‌జంగ్, ముజఫర్‌జంగ్‌ల మధ్య, కర్ణాటకలో అన్వరుద్దీన్, చందా సాహెబ్‌ల మధ్య వారసత్వ పోరు మొదలైంది.

✪ నాజర్‌జంగ్ (N), అన్వరుద్దీన్ (A), ఆంగ్లేయులు (E) ఒక కూటమిగా ఏర్పడితే, ముజఫర్‌జంగ్ (M), చందాసాహెబ్ (C) ఫ్రెంచివారు (F) ఒక కూటమిగా ఏర్పడ్డారు.

✪ రెండో కర్ణాటక యుద్ధంలో భాగంగా 1749లో అన్వరుద్దీన్, ఫ్రెంచి సేనల మధ్య 'అంబూరు యుద్ధం' జరిగింది. డిఅతుల్ నాయకత్వంలోని సైన్యం అన్వరుద్దీన్‌ను వధించింది.

✪ ఫ్రెంచివారు అన్వరుద్దీన్ స్థానంలో చందాసాహెబ్‌ను కర్ణాటక నవాబుగా నియమించారు.

✪ 1752లో రాబర్ట్‌క్లైవ్ ఆర్కాటుపై దాడి చేసి, చందాసాహెబ్‌ను వధించి అన్వరుద్దీన్ కుమారుడైన మహ్మదాలీని కర్ణాటక నవాబుగా నియమించాడు.

✪ ఫలితంగా రాబర్ట్‌క్లైవ్ 'ఆర్కాటు వీరుడు'గా పేరొందాడు.

✪ హైదరాబాద్ నవాబులైన నాజర్‌జంగ్, ముజఫర్‌జంగ్‌లు కడప నవాబు చేతిలో హత్యకు గురవడంతో ఫ్రెంచివారు సలాబత్‌సింగ్‌ను పాలకుడిగా నియమించారు. ఇతడికి సహాయంగా ఫ్రెంచివారు బుస్సీ నాయకత్వంలో సైన్యాన్ని ఉంచారు.

✪ రెండో కర్ణాటక యుద్ధం పాండిచ్చేరి సంధితో ముగిసింది.

- 1756 – 63 మధ్య మూడో కర్ణాటక యుద్ధం జరిగింది. ఈ యుద్ధానికి కారణం సప్తవర్ష సంగ్రామం.
- మూడో కర్ణాటక యుద్ధం నాటి ఫ్రెంచి గవర్నర్ కౌంట్-డి-లాలీ.
- మూడో కర్ణాటక యుద్ధంలో భాగంగా 1758లో చందుర్తి యుద్ధం, 1759లో మచిలీపట్నం యుద్ధం, 1760లో వందవాసి (వాండివాష్) యుద్ధం జరిగాయి.
- చందుర్తి, మచిలీపట్నం యుద్ధాల్లో ఆంగ్లసేనాని కల్నల్‌ఫోర్డ్ ఫ్రెంచివారిని ఓడించాడు.
- వందవాసి యుద్ధంలో ఫ్రెంచివారిని ఓడించిన ఆంగ్ల సేనాని సర్ ఐర్‌కూట్.
- ఆంగ్లేయులు ప్లాసీ, బక్సార్ యుద్ధాల విజయం ద్వారా బెంగాల్‌ను ఆక్రమించారు.
- భారతదేశంలో ఆంగ్ల సామ్రాజ్య స్థాపనకు ప్లాసీ యుద్ధం (1757) పునాది వేసింది.
- బెంగాల్‌లో ఆలీవర్దీఖాన్ మొగలులను ధిక్కరించి స్వతంత్ర రాజ్యస్థాపన చేశాడు.
- ఆలీవర్దీఖాన్ అనంతరం సిరాజ్ ఉద్దౌలా బెంగాల్ పాలకుడయ్యాడు.
- 1756 నాటి కలకత్తా చీకటిగది ఉదంతం ప్లాసీ యుద్ధానికి కారణమైంది. కలకత్తా చీకటిగది ఉదంతం గురించి తెలియజేసిన వ్యక్తి హాల్‌వెల్.
- 1757, జూన్ 23న ప్లాసీ యుద్ధం జరిగింది. సిరాజ్ ఉద్దౌలా సేనాని మీర్జాఫర్ ఆంగ్లేయులతో చేరి మోసం చేయడంతో సిరాజ్ ఉద్దౌలా మరణించాడు.
- రాబర్ట్‌క్లైవ్, మీర్జాఫర్‌ల మధ్య ఒమీన్‌చాంద్/ అమీన్‌చంద్ రాయ్‌దుర్లభ్, జగత్‌సేత్‌లు ఒప్పందం కుదిర్చారు.
- ప్లాసీ యుద్ధం భగీరథీ నదీ తీరంలో జరిగింది. ప్లాసీ యుద్ధం గురించి పేర్కొంటూ బెంగాలీ కవి నబీన్ చంద్రసేన్ "భారతదేశానికి అంతమెరుగని విషాద కాళరాత్రి సంభవించింది" అన్నారు.
- 1757లో రాబర్ట్‌క్లైవ్ చందర్‌నగర్‌ను ఆక్రమించడంతో బెంగాల్‌లో ఫ్రెంచివారి ప్రాబల్యం అంతమైంది.
- 1759లో చిన్సూరా ఆక్రమణతో భారతదేశంలో డచ్చి వారి ప్రాబల్యం అంతమైంది.
- ఆంగ్లేయులు మీర్జాఫర్‌ను తొలగించి మీర్‌ఖాసింను బెంగాల్ నవాబుగా నియమించారు.
- మీర్‌ఖాసిం భారతీయ వర్తకులపై అధికంగా ఉన్న కస్టమ్స్ పన్నులను తగ్గించాడు.
- ఆంగ్లేయులు మళ్లీ మీర్‌ఖాసింను తొలగించి మిర్జాఫర్‌ను నవాబుగా చేశారు.
- పదవి కోల్పోయిన మీర్‌ఖాసిం అప్పటి అయోధ్య నవాబు షుజాఉద్దౌలా, మొఘల్ చక్రవర్తి రెండో షా ఆలంతో ఒక కూటమిని ఏర్పాటుచేశాడు.
- 1764లో ఆంగ్లేయులకు, భారతీయ కూటమికి మధ్య 'బక్సార్ యుద్ధం' జరిగింది.
- బక్సార్ యుద్ధంలో ఓడిపోయిన భారతీయ కూటమి ఆంగ్లేయులతో 1765లో అలహాబాద్ సంధి చేసుకుంది.
- అలహాబాద్ సంధి ద్వారా మొగల్ చక్రవర్తి ఆంగ్లేయులకు బీహార్, బెంగాల్, ఒరిస్సాల్లో శిస్తు వసూలు చేసుకునే దివానీ అధికారాన్ని కల్పించాడు.
- భారతదేశంలో ఆంగ్లేయుల ఆర్థిక అధికారానికి పునాది వేసింది 'బక్సార్ యుద్ధం' (1764).
- బక్సార్ యుద్ధంలో భారతీయ కూటమిని ఓడించిన ఆంగ్ల సేనాని మేజర్ మన్రో.
- రాబర్ట్‌క్లైవ్ బెంగాల్‌లో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టాడు (తర్వాతి కాలంలో ఈ ద్వంద్వ పాలనను వారన్ హేస్టింగ్స్ రద్దు చేశాడు).
- నిజామత్ అంటే పరిపాలనాధికారం. దివానీ అంటే భూమి శిస్తు వసూలు అధికారం. ఆంగ్లేయులు భారతీయ పాలకుల నుంచి పొందే ఉచిత వ్యాపార లైసెన్సులను దస్తక్‌లు అనేవారు.

www.eenadupratibha.net

## ఆంగ్ల మరాఠా యుద్ధాలు

★ ఆంగ్లేయులు మూడు ఆంగ్ల – మరాఠా యుద్ధాల ద్వారా మహారాష్ట్రులను ఓడించి వారి రాజ్యాన్ని ఆక్రమించారు.

★ 1775 – 82 మధ్య మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధం జరిగింది. మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధ కాలంలో నానా ఫడ్నవీస్ "బారాభాయి" కూటమిని ఏర్పాటు చేశాడు.

★ నానాఫడ్నవీస్‌ను మహారాష్ట్ర మాకియవెల్లి అంటారు. ఇతడి అసలు పేరు బాలాజీ పండిట్.

★ 1775లో రఘోబా, బొంబాయి గవర్నర్‌ల మధ్య సూరత్ సంధి జరగ్గా, 1776లో నానాఫడ్నవీస్, వారన్ హేస్టింగ్‌ల మధ్య పురంధర్ సంధి జరిగింది.

★ మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధం 1782లో సాల్బేసంధి ద్వారా ముగిసింది. ఆంగ్లేయులు ఈ సంధి ద్వారా సాల్‌సెట్టి, బేస్టిన్ ప్రాంతాలను పొందారు.

★ మహారాష్ట్రులు 4 ప్రధాన వర్గాలుగా విడిపోయారు. గ్వాలియర్ – సింధియాలు, ఇండోర్ – హోల్కార్‌లు, బరోడా – గైక్వాడ్‌లు, నాగపూర్ – భాన్స్లేలు

★ రెండో ఆంగ్ల – మరాఠా యుద్ధం 1803 – 05 మధ్య జరిగింది.

★ ఓడిపోయిన సింధియా సిర్జి అంజన్‌గావ్ సంధి, భాన్స్లే దేవ్‌గాన్ సంధి చేసుకున్నారు.

★ మొదటి ఆంగ్ల మరాఠా యుద్ధం నాటి గవర్నర్ జనరల్ వారన్‌హేస్టింగ్స్.

★ రెండో ఆంగ్ల మరాఠా యుద్ధం నాటి గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లస్లీ.

★ మూడో ఆంగ్ల మరాఠా యుద్ధం 1818లో జరిగింది. నాటి ఆంగ్ల గవర్నర్ జనరల్ మార్క్వర్స్ ఆఫ్ హెమ్మింగ్ హేస్టింగ్స్.

★ 1818లో పీష్వా పదవిని రద్దు చేసిన గవర్నర్ జనరల్ హెమ్మింగ్ హేస్టింగ్స్.

## మైసూర్ యుద్ధాలు

★ ఆంగ్లేయులు నాలుగు మైసూర్ యుద్ధాల ద్వారా హైదర్‌అలీ, టిప్పు సుల్తానుల నుంచి మైసూర్ రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

★ 1767 – 69 మధ్య జరిగిన మొదటి మైసూర్ యుద్ధంలో ఆంగ్లేయులు ఓడిపోయి హైదర్ అలీతో 1769లో మద్రాస్ సంధి చేసుకున్నారు.

★ 1780 – 84 మధ్య జరిగిన రెండో మైసూర్ యుద్ధంలో ఓడిపోయిన ఆంగ్లేయులు 1784లో మంగళూరు సంధి చేసుకున్నారు.

★ కానీ 1790 – 92 మధ్య జరిగిన మూడో మైసూర్ యుద్ధంలో హైదరాబాద్, మహారాష్ట్ర పాలకులతో కలిసి కారన్‌వాలీస్ టిప్పుసుల్తాన్‌ను ఓడించి శ్రీరంగపట్నం సంధి చేసుకున్నాడు.

★ రెండో మైసూర్ యుద్ధం నాటి బెంగాల్ గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్, మూడో మైసూర్ యుద్ధం నాటి బెంగాల్ గవర్నర్ జనరల్ లార్డ్ కారన్‌వాలీస్.

★ టిప్పుసుల్తాన్ శ్రీరంగపట్నంలో ఫ్రెంచి విప్లవానికి గుర్తుగా స్వేచ్ఛా వృక్షాన్ని నాటాడు.

★ 1799లో జరిగిన నాలుగో మైసూర్ యుద్ధంలో ఆర్థర్ వెల్లస్లీ టిప్పుసుల్తాన్‌ను వధించి అతడి రాజ్యాన్ని ఆక్రమించాడు. నాలుగో మైసూర్ యుద్ధంనాటి బెంగాల్ గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లస్లీ.

★ "మతంలేని మడ్డి వెధవల మీద ఆధారపడి బతకడం కన్నా వీరుడిగా మరణించడమే మేలు" అన్నాడు టిప్పుసుల్తాన్.

★ టిప్పుసుల్తాన్ 'మైసూర్ పులి'గా పేరొందాడు.

## సిక్కు యుద్ధాలు

★ ఆంగ్లేయులు రెండు సిక్కు యుద్ధాలు చేసి వారి రాజ్యాన్ని కూడా బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసుకున్నారు.

★ స్వతంత్ర్య సిక్కు రాజ్య స్థాపకుడు రంజిత్‌సింగ్.

★ 1845 – 46 మధ్య మొదటి సిక్కుయుద్ధం జరిగింది. నాటి ఆంగ్ల గవర్నర్ జనరల్ మొదటి హార్డింగ్ సిక్కులతో లైరోవల్ సంధి చేసుకున్నాడు.

★ 1848 – 49 మధ్య రెండో సిక్కు యుద్ధం జరిగింది. డల్హౌసీ రంజిత్ సింగ్ కుమారుడు దిలీప్ సింగ్‌కు భరణం ఇచ్చి సిక్కు రాజ్యాన్ని ఆక్రమించాడు.

★ ఈ విధంగా ఆంగ్లేయులు యుద్ధాల ద్వారా కర్ణాటక, హైదరాబాద్, బీహార్, బెంగాల్, ఒరిస్సా, మైసూర్, మహారాష్ట్ర, సిక్కు రాజ్యాలను ఆక్రమించారు.

★ వెల్లస్లీ సైన్య సహకార పద్ధతి, డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం ద్వారా అనేక భారతీయ రాజ్యాలను ఆంగ్ల సామ్రాజ్యంలో విలీనం చేశారు.

**రచయిత: బొత్స నాగరాజు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net